అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ సమీక్ష

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్లు రోహిత్‌సింగ్, వింకేశ్‌కుమార్

జనగామ చౌరస్తా, మే 17: జిల్లాలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతికుమారి అన్నారు. శుక్రవారం ధాన్యం కొనుగోళ్లు, ధరణి పెండింగ్ సమస్యలు, ప్రజావాణి దరఖాస్తులు, పాఠశాల విద్యార్థుల యూనిఫాం కుట్టు పనులు, అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా, అదనపు కలెక్టర్లు రోహిత్ సింగ్, పింకేశ్ కుమార్‌తో సీఎస్ శాంతికుమారి హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ జూన్ 12వ తేదీన పాఠశాలలు పునఃప్రారంభం అవుతున్నందున అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన మౌలిక వసతుల నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. పాఠశాలల్లో తాగునీరు, టాయిలెట్స్, విద్యుత్, ఫర్నీచర్ సమకూర్చడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఇప్పటికే జిల్లాకు యూనిఫాం క్లాత్ వచ్చినందున నాణ్యతను సరిచూసుకోవాలని తెలిపారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో యూనిఫాం కుట్టు పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ధరణి, ప్రజావాణి దరఖాస్తులను ఈ నెలాఖరులోగా పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా జిల్లాలో యాసంగి ధాన్యం కొనుగోళ్లను త్వరగా పూర్తి చేయాలన్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్స్‌కు తరలించాలని ఆదేశించారు. సీఎమ్మార్ రైస్ ఎఫ్‌సీఐకి అప్పగించాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జనగామ, స్టేషన్ ఘన్‌పూర్ ఆర్డీవోలు కొమురయ్య, వెంకన్న, డీసీఎస్‌వో రోజారాణి, డీఆర్డీవో మొగిలప్ప, డీఈవో రాము, డీఐఈవో ఆంజనేయరాజు, డీఏవో వినోద్‌కుమార్, డీఎం సివిల్‌సప్లై ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గోపాల్‌నగర్‌లో పట్టభద్రుల ఓటర్ స్లిప్పులు పంపిణీ చేస్తున్న బీఎల్‌వో లక్ష్మి

ఓటర్ స్లిప్పుల పంపిణీ షురూ

బచ్చన్నపేట, మే 17 : ఎమ్మెల్సీ ఎన్నిక నేపథ్యంలో మండలంలోని పట్టభద్రుల ఓటర్లకు స్లిప్పుల పంపిణీ శుక్రవారం ప్రారంభమైంది. తహసీల్దార్ విశాలాక్షి ఆదేశాల మేరకు మండలంలోని ఆయా గ్రామాల బీఎల్‌వోలు ఉదయం నుంచి ఓటర్ స్లిప్పులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రెండు రోజుల్లో స్లిప్పుల పంపిణీ పూర్తి కావాలని చెప్పారు. ఈనెల 27న పోలింగ్ ఉన్నందున బీఎల్‌వోలు ప్రతి పట్టభద్రుడికి ఓటరు స్లిప్పు ఇంటికి చేరవేయాలన్నారు. ఆయా గ్రామాల బీఎల్‌వోలు సుంకోజు రజిత, పస్తం లక్ష్మి, వినోద, విజయ, రమాదేవి, సంతోష, వనజ, జ్యోతి, బాలమణి, రజిని, ఉషా, విజయ, కమల, పద్మ, రాములమ్మ, శ్రీనివాస్, ప్రభాకర్, బాబుగౌడ్, రాజు, కవిత, సిద్ధార్థ, ప్రేమ లక్ష్మి, శ్రీనివాస్, రాజు, సునిత, లలిత, శ్యామల, శ్రీలత పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు

పనులు ప్రారంభిస్తున్న ఎంపీటీసీ

చిల్పూరు, మే 17 : మండలంలోని నష్కల్ గ్రామానికి వెళ్లే రోడ్డు మరమ్మతులు చేపట్టారు. గ్రామానికి వెళ్లేందుకు రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వర్షం నీరు నిలిచి ఉంటోంది. ఈ క్రమంలో గ్రామస్తులు రాకపోకలకు పడుతున్నారు. దీంతో రైల్వే ట్రాక్ పక్కనున్న 10 ఫీట్ల రోడ్డును 16 ఫీట్లు వెడల్పు చేసినట్లు ఎంపీటీసీ పాశం శిరీష సురేష్‌కుమార్, మాజీ సర్పంచ్ కర్నెకంటి స్వప్నా వెంకటేశ్, రాజిరెడ్డి తెలిపారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింటు M/s. Shriram Finance Ltd., Tirumalagiri Branch వారు ఇచ్చిన బొగొట్టు ప్రకారం యావన్మందికి తెలుపునది ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్తి రిజిస్టార్ తనఖా చేయించుకొని, శ్రీ/శ్రీమతి కత్తుల పవన్ కుమార్, తండ్రి: రాములు గారికి ఋణము ఇచ్చుటకు నిర్ణయించుకోన్నాము. కావున సదరు వ్యవహరముకు సంబంధించి, సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లెయిములు, తనఖాలు, అగ్రిమెంట్సు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నాటి నుండి (7) ఏడు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కాదు.

SCHEDULE OF THE PROPERTY

జిల్లా రిజిస్ట్రార్ వరంగల్, సబ్-రిజిస్ట్రార్ జనగాం వారి జ్యూరిస్ డిక్షన్‌లోనూ, జిల్లా పరిషత్ జనగాం, మండలపరిషత్ దేవురుప్పుల, గ్రామపంచాయితీ బోర్డు కడవెండి, కడవెండి గ్రామ శివారులో గల ఇల్లు ఇంటి నెం. 4-51 గా నమోదైయున్నట్టి ఇంటి విస్తీర్ణము: 260.00 చ.గ.లు, సరియగు 217.39 చ.మీ.లలో ఏ.సీ.సీ. కట్టుబడి విస్తీర్ణము 100.00 చ.అ.లు, నిర్మించబడినట్టి ఇల్లు రెసిడెన్షియల్ ఏరియాలో ఉండి ఈ దిగువ హద్దులు కలిగి యున్నది. హద్దులు: ఉత్తరము: దండంపెల్లి చినరాములు గారి ఇళ్లు, దక్షిణము: బువ్వల యాదయ్య గారి ఇల్లు, తూర్పు: కె.సోమయ్య గారి ఇల్లు, పడమర: 15 అడుగుల రోడ్డు.

Sd/- NALLELLA SURENDER, NALLELLA SUHAS
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింటు M/s. Shriram Finance Ltd., Tirumalagiri Branch వారు ఇచ్చిన బొగొట్టు ప్రకారం యావన్మందికి తెలుపునది ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్తి రిజిస్టార్ తనఖా చేయించుకొని, శ్రీ/శ్రీమతి గడ్డం జగదీష్, తండ్రి: ఉప్పలయ్య గారికి ఋణము ఇచ్చుటకు నిర్ణయించుకోన్నాము. కావున సదరు వ్యవహరముకు సంబంధించి, సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లెయిములు, తనఖాలు, అగ్రిమెంట్సు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నాటి నుండి (7) ఏడు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కాదు.

SCHEDULE OF THE PROPERTY

జిల్లా రిజిస్ట్రార్ వరంగల్, సబ్-రిజిస్ట్రార్ జనగాం వారి జ్యూరిస్ డిక్షన్‌లోనూ, జిల్లా పరిషత్ జనగాం, మండలపరిషత్ దేవురుప్పుల, గ్రామపంచాయితీ బోర్డు బంజర, రెవెన్యూ గ్రామం చిన్నమాదూరు, బంజర గ్రామ శివారులో గల ఇల్లు ఇంటి నెం. 9-37 గా నమోదైయున్నట్టి ఇంటి విస్తీర్ణము: 277.0 చ.గ.లు, సరియగు 231.60 చ.మీ.లలో ఏ.సీ.సీ. కట్టుబడి విస్తీర్ణము: 100.00 చ.అ.లు నిర్మించబడినట్టి ఇల్లు రెసిడెన్షియల్ ఏరియాలో ఉండి ఈ దిగువ హద్దులు కలిగి యున్నది. హద్దులు: ఉత్తరము: 15 అడుగుల రోడ్డు, దక్షిణము: గడ్డం అబ్బసాయిలు గారి ఇల్లు, తూర్పు: 12 అడుగుల రోడ్డు, పడమర: గడ్డం మల్లయ్య గారి ఇల్లు.

Sd/- NALLELLA SURENDER, NALLELLA SUHAS
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117

SVS GROUP OF INSTITUTIONS
BHEEMARAM-506 015, HANAMKONDA (Dist.)
(Approved by AICTE, New Delhi & Affiliated to JNTU, Hyd)
Phone No.: 9391949237
Email: info@svsit.ac.in, www.svsit.ac.in
WALK IN INTERVIEW
For Additional Faculty
On 18-05-2024 from 10.00 AM Onwards
Professors, Associate Professors & Asst. Professors
In the following Engineering/ MBA/ Pharmacy/ H&S Departments having Ph.d in relevant branches with First Class in PG
Qualifications & Pay as per AICTE Norms Attend along with all relevant Certificates, Aadhar & PAN Documents.
Sd/- SECRETARY

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

ఆర్థిక ప్రగతికి సహకార సంఘాల తోడ్పాటు

కలెక్టర్ రిజ్వాన్ బాషా

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా, స్టేషన్ రోడ్డు ఎంపీపీఎస్‌లో అభివృద్ధి పనులను తనిఖీ చేస్తున్న కలెక్టర్

జనగామ చౌరస్తా, మే 17 : నిరుపేదలు, రైతు కుటుంబాల ఆర్థిక ప్రగతికి సహకార సంఘాలు తోడ్పడతాయని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా సహకార అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సహకార సంఘాల ద్వారా ప్రజలకు అందిస్తున్న ఆర్థిక సేవలపై రెవెన్యూ అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రజల అవసరాలను గుర్తించి, దానికి అనుగుణంగా ప్రాధాన్యం గల అంశాలను ఎంపిక చేసి గ్రామీణ స్థాయిలో ప్రాథమిక వ్యవసాయ, రైతుసేవా, పాల ఉత్పత్తి, కల్లుగీత, కార్మిక, మత్స్య సహకార సంఘాలకు ఆర్థికసాయం అందించాలని సూచించారు. సహకార సంఘాల ఆధ్వర్యంలో తొలి విడుతగా పెట్రోల్ బంకులు, జన ఔషధి దుకాణాల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. జిల్లాలో రైస్‌మిల్స్, పెట్రోల్‌బంకుల కొరత ఉన్నందున వాటి ఏర్పాటుకు దృష్టిసారించాలని చెప్పారు. సహకార సంఘాల ఆధ్వర్యంలో గోదాముల నిర్మాణం చేపట్టడం ప్రశంసనీయమన్నారు. జిల్లాలో గొర్రెల పెంపకానికి డిమాండ్ ఉన్నందున పశుసంవర్ధకశాఖ సహకారంతో గొర్రెల పెంపకం, మాంసం విక్రయాలు, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించి ప్రజల ఆర్థిక ప్రగతికి తోడ్పడాలని సూచించారు. మలి విడతలో హౌసింగ్, కల్లుగీత కార్మిక సహకార సంఘాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ సహకారంతో మహిళా సంఘాల సహకారం తీసుకోవాలన్నారు. జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, సహకార అధికారి రాజేందర్‌రెడ్డి, వ్యవసాయ అధికారి వినోద్‌కుమార్, పశుసంవర్ధక అధికారి మనోహర్, మత్స్యశాఖ అధికారి నాగులు, డీసీసీబీ అధికారి నవీన్, విజయ డెయిరీ అధికారి హరికృష్ణ పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధి పనుల తనిఖీ

జనగామ పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డులో ఉన్న మండల ప్రజాపరిషత్ పాఠశాలలో కొనసాగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాలలో అభివృద్ధి పనులను శుక్రవారం కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తనిఖీ చేశారు. మౌలిక వసతుల కల్పనలో భాగంగా పాఠశాలలో చేపట్టిన తాగునీటి సంపులు, మరుగుదొడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. వాష్ బేసిన్‌లో ట్యాప్‌లను పటిష్టంగా ఏర్పాటు చేయాలని సూచించారు. పాఠశాలకు విద్యుత్ సౌకర్యం కల్పించి, ప్రహరీ, గేటును నిర్మించాలన్నారు. చేపట్టిన పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఈనెల 25వ తేదీలోగా పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. డీఈవో రాము, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాల్గొన్నారు.

జనగామలో సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న అర్బన్ సీఐ ఎల్ రఘుపతిరెడ్డి

నేర నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

జనగామ చౌరస్తా, మే 17: నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని జనగామ అర్బన్ సీఐ ఎల్ రఘుపతిరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. వ్యాపార, వాణిజ్య సముదాయాలతో పాటు ఫంక్షన్ హాల్స్‌లో సీసీ కెమెరాలను నిర్వాహకులు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఒక్క కెమెరా వంద మంది పోలీసులతో సమానమని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై భరత్, ఫంక్షన్ హాల్స్ అధ్యక్షుడు యాదవరెడ్డి, కానిస్టేబుల్ కరుణాకర్, భాస్కర్ పాల్గొన్నారు.

స్ట్రాంగ్‌రూంలను తనిఖీ చేస్తున్న సీపీ అంబర్ కిశోర్‌ఝా

ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించిన సీపీ

కాశీబుగ్గ, మే 17 : వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లోని గోదాముల్లో భద్రపరిచిన ఈవీఎం, వీవీ ప్యాట్స్ స్ట్రాంగ్ రూమ్‌లను వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా పరిశీలించారు. సెక్యూరిటీ, సీసీ కెమెరాల పని తీరును తనిఖీ చేశారు. ఎనుమాముల సీఐ పులి రమేశ్‌గౌడ్ ఉన్నారు.

ఏఆర్‌వో తనిఖీ..

ఏఆర్‌వో, గ్రేటర్‌కమిషనర్ అశ్విని తానాజీ వాకడే స్ట్రాంగ్‌రూమ్‌లను తనిఖీ చేశారు. వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్, ఆర్ఐ పాల్గొన్నారు.

ఆర్చరీ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

పర్వతగిరి, మే 17 : కల్లెడ ఆర్చరీ అకాడమీ ఆధ్వర్యంలో ఆర్చరీ వేసవి శిక్షణ శిబిరం ఈ నెల 20 వ తేదీ నుంచి జూన్ 5 వ తేదీ వరకు కొనసాగుతుందని ఆర్చరీ కోచ్ వేణు మండల్ శుక్రవారం తెలిపారు. షూటింగ్, బాడీ పోస్టర్, ఫిజికల్ యాక్టివిటీ ఇతర విషయాల గురించి అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఈ శిక్షణలో పాల్గొనే బాల బాలికలకు ప్రత్యేక హాస్టల్ వసతి కల్పిస్తామని ఆర్డీఎఫ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆడెపు జనార్దన్ చెప్పారు. మండలంలోని విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 9959301913, 9989030018ఫోన్ నంబర్లలో సంప్రదించాలన్నారు.

ఐటీఐలో అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

హనుమకొండ చౌరస్తా, మే 17 : హనుమకొండ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐలో అడ్మిషన్లకు ఆన్‌లైన్‌లో జూన్ 10 వరకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ జీ సక్రు తెలిపారు. అభ్యర్థులు కంప్యూటర్ ఆపరేటర్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్, స్టెనోగ్రాఫర్ సెక్రటేరియల్ అసిస్టెంట్, వెల్డర్(ఒక సంవత్సర కోర్సులు), డ్రాఫ్ట్స్‌మెన్ సివిల్, ఎలక్ట్రానిక్ మెకానిక్, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్, రిఫ్రిజిరేషన్, ఎయిర్ కండిషనింగ్ టెక్నిషియన్(రెండు సంవత్సరాల కోర్సు)ల్లో 20 శాతం ఐఎంసీ ఫీజుతో సీట్లు ఉంటాయని పేర్కొన్నారు. విద్యార్థులు iti.telangana.gov.in వెబ్‌సైట్‌లో మొబైల్ నెంబర్‌తో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.

బాధ్యతలు స్వీకరించిన బైరి నిరంజన్

హనుమకొండ చౌరస్తా, మే 17 : కాకతీయ విశ్వవిద్యాలయ స్టూడెంట్స్ వెల్ఫేర్ సెంటర్ డైరెక్టర్‌గా కామర్స్ విభాగం ఒప్పంద అధ్యాపకుడు డాక్టర్ నిరంజన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు ఆయనకు కామర్స్ విభాగం ఆచార్య పీ అమరావేణి, చీకటి శ్రీనివాస్, శ్రీధర్‌కుమార్ లోధ్, ఇతర బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

దానాపూర్ రైలులో ఆరుగురు బాలుర పట్టివేత

కాజీపేట, మే 17 : దానాపూర్ ఎక్స్‌ప్రెస్‌లో ఆరుగురు బాలురలతో పాటు, వారిని తరలిస్తున్న నలుగురు రవాణాదారులను కాజీపేటలో రైల్వే పోలీసులు పట్టుకున్నారు. ఆర్పీఎఫ్ సీఐ సంజీవరావు తెలిపిన వివరాల ప్రకారం.. దానాపూర్ ఎక్స్‌ప్రెస్ రైలులో కొంతమంది వ్యక్తులు బాలురను తరలిస్తున్నట్లు రైల్వే ఉన్నతాధికారులకు విశ్వనీయ సమాచారం రావడంతో రైలులో బలార్ష నుంచి కాజీపేట రైల్వే జంక్షన్ వరకు ఆర్పీఎఫ్, జీఆర్పీ, పలు స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించాయి. దీంతో బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన పిల్లలను హైదరాబాద్‌లో (బాల కార్మికులుగా) పని కల్పిస్తామని చెప్పి తీసుకెళ్తున్నవారిని గుర్తించారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో బాలురలను చైల్డ్‌లైన్ అధికారులకు అప్పగించారు. సంజీవరావు, సిబ్బంది, చైల్డ్‌లైన్ ప్రతినిధుల బృందం పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

జడ్పీ ఫ్లోర్‌లీడర్ పుస్కూరి శ్రీనివాస్‌రావు

పుస్కూరి శ్రీనివాస్‌రావు

పాలకుర్తి, మే 17: తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని జడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాస్‌రావు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైందన్నారు. సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడం వల్లే వర్షాలకు ధాన్యం తడిసిందని తెలిపారు. దీంతో ఆరుగాలం కష్టపడి పండించిన వడ్లు కొట్టుకుపోయి రైతులకు అపార నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆదుకోవడం లేదన్నారు. రైతులకు రూ.500 బోనస్ ఇస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని, పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన వెంటనే నెరవేర్చలేదని, బోనస్ ఇవ్వకుండా మోసం చేస్తున్నారని తెలిపారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్నందున రైతు భరోసా డబ్బులు చెల్లించకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యానికి నిదర్శనమన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయకుంటే వారి పక్షాన ఉద్యమిస్తామన్నారు.

నిరుద్యోగ మహిళలకు ఉచిత శిక్షణ

హసన్‌పర్తి, మే 17 : భారతీయ స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ నిరుద్యోగ మహిళలకు టైలర్, బ్యూటీ పార్లర్, మగ్గం వర్క్‌పై 30 రోజుల శిక్షణ ఇవ్వనున్నట్లు సంస్థ డైరెక్టర్ బాస రవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హనుమకొండ, వరంగల్, జయశంకర్ భూపాలపల్లి, జనగామ, ములుగు, మహబూబాబాద్ జిల్లాల వారు దరఖాస్తు చేసుకోవచ్చని, అభ్యర్థుల వయసు 18 నుంచి 45 సంవత్సరాలు ఉండాలన్నారు. తెల్ల రేషన్‌కార్డు ఉండాలని, ఆసక్తి ఉన్నవారు 4 పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, ఆధార్‌కార్డు, విద్యార్హత జిరాక్స్ కాపీలతో భారతీయ స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ (ఎస్‌బీఐ ఆర్‌ఎస్‌ఈటీఐ) సంస్కృతి విహార్ టీటీడీసీ హసన్‌పర్తిలో ఈ నెల 20వ తేదీలోగా పేర్లు సమోదు చేసుకోవచ్చన్నారు. శిక్షణ కాలంలో ఉచిత భోజన వసతి, కోర్సు మెటీరియల్ ఉచితంగా ఇస్తామన్నారు. శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు స్కిల్ ఇండియా సర్టిఫికెట్, టూల్ కిట్స్ ఇస్తామని, వివరాలకు 9704056522, 9849307873, 6281260878, 9949108934లో సంప్రదించాలని కోరారు.

ఆఫ్‌లైన్ గ్రాండ్ టెస్ట్‌కు దరఖాస్తుల ఆహ్వానం

హనుమకొండ చౌరస్తా, మే 17 : గ్రూప్-1(ప్రిలిమ్స్), సివిల్ సర్వీస్(ప్రిలిమ్స్)-24 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల కోసం బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఆఫ్‌లైన్ గ్రాండ్ టెస్ట్‌ను నిర్వహించనున్నట్లు స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ ఎంపీవీ ప్రసాద్ తెలిపారు. గ్రూప్-1(ప్రిలిమ్స్) గ్రాండ్ టెస్ట్‌ను హనుమకొండలోని బీసీ స్టడీ సర్కిల్‌లో ఈ నెల 18, 20, 22, 24, 25, 27, 29, 31, జూన్ 1, 3 తేదీల్లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే, సివిల్ సర్వీస్(ప్రిలిమ్స్)-24 ఆఫ్‌లైన్ గ్రాండ్ టెస్ట్‌ను ఈ నెల 23, 26, 28, 30, జూన్ 10, 12 తేదీల్లో హైదరాబాద్‌లోని సైదాబాద్ స్టడీ సర్కిల్‌లో నిర్వహించనున్నట్లు వివరించారు. ఆఫ్‌లైన్ గ్రాండ్ టెస్ట్‌కు హాజరయ్యే ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన అభ్యర్థులు https://studycirlce.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 040-27077929, 24071178 నంబర్లలో సంప్రదించాలని ప్రసాద్ కోరారు.

రూ. 1.30 లక్షల సొత్తు చోరీ

గిర్మాజీపేట, మే 17 : తాళం వేసి ఉన్న ప్లాస్టిక్ వస్తువుల దుకాణంలో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి రూ. 1.30 లక్షల సొత్తు చోరీ చేసినట్లు సీఐ తుమ్మ గోపి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్‌వీఎన్ రోడ్‌లో నివాసముంటున్న గునిశెట్టి రాజేశ్వరరావు సోదరులు నిర్వహిస్తున్న ప్లాస్టిక్ వస్తువుల గోడౌన్‌లో గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి వస్తువులను దొంగిలించినట్లు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు సీఐ తుమ్మ గోపి పేర్కొన్నారు.

కేయూ పీవీ నర్సింహారావు నాలెడ్జ్ సెంటర్ డైరెక్టర్‌గా కృష్ణయ్య

హనుమకొండ చౌరస్తా, మే 17 : కాకతీయ యూనివర్సిటీలోని పీవీ నర్సింహారావు నాలెడ్జి సెంటర్ డైరెక్టర్‌గా గడ్డం కృష్ణయ్యను నియమిస్తూ వీసీ ప్రొఫెసర్ తాటికొండ రమేశ్, రిజిస్ట్రార్ మల్లారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆయన రిజిస్ట్రార్ మల్లారెడ్డి నుంచి బాధ్యలు చేపట్టారు. ఈ మేరకు కృష్ణయ్యకు కేయూ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

ఒకరి ఆత్మహత్య

ఖిలావరంగల్, మే 17 : గుర్తు తెలియని వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం కాజీపేట, వరంగల్ రైల్వే స్టేషన్ల మధ్య జరిగింది. వరంగల్ రైల్వే పోలీసుల ప్రకారం.. సుమారు 30 ఏళ్ల వయసున్న వ్యక్తి ప్రకాశ్‌రెడ్డిపేట సమీపంలో రైలు కిందపడి ఆత్మహత్యకు చేసుకున్నాడు. మృతుడి వద్ద లభించిన ఆధార్‌కార్డులో శివరాత్రి సురేశ్ తండ్రి పేరు కనకయ్య, బాలసముద్రం, హనుమకొండ చిరునామా ఉన్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని ఎంజీఎం దవాఖాన మార్చురీలో భద్రపరిచి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. సంబంధీకులు ఎంజీఎం లేదా వరంగల్ జీఆర్పీ పోలీసు స్టేషన్లో సంప్రదించాలని కోరారు.

రికార్డుస్థాయిలో హనుమకొండ డిపో ఆదాయం

సంబురాలు చేసుకున్న ఉద్యోగులు

ఉద్యోగులకు స్వీట్లు పంపిణీ చేస్తున్న డిప్యూటీ ఆర్ఎం, డీఎం

హనుమకొండ చౌరస్తా, మే 17 : లక్షే లక్ష్యం కార్యక్రమంలో భాగంగా ఈ నెల 14న రాష్ట్ర వ్యాప్తంగా అత్యధిక ఆదాయం వచ్చిన సందర్భంగా హనుమకొండ డిపోలో శుక్రవారం ఉద్యోగులకు సంబురాలు జరుపుకున్నారు. హనుమకొండ డిపో మేనేజర్ భూక్యా ధరమ్‌సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డిప్యూటీ ఆర్ఎం కే భానుకిరణ్ పాల్గొని ఉద్యోగులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఉద్యోగుల సమష్టి కృషితో లక్ష్యాన్ని చేరుకొని రికార్డు స్థాయిలో ఆదాయం సమకూర్చుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మెకానికల్ సూపర్‌వైజర్ చంద్రశేఖర్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, జన్నయ్య, శ్రీధర్, అలీ, డీఐ సురేందర్ డిపో ఉద్యోగులు పాల్గొన్నారు

నలుగురు బైక్ దొంగల అరెస్ట్

దొంగల అరెస్టు చూపుతున్న ఏసీపీ కిశోర్‌కుమార్

శాయంపేట, మే 17 : జల్సాలకు అలవాటు పడి బైక్‌లను చోరీ చేస్తున్న నలుగురు దొంగలను శుక్రవారం అరెస్టు చేసినట్లు పరకాల ఏసీపీ కిశోర్ కుమార్ తెలిపారు. వారి వద్ద నుంచి నాలుగు బైకులు స్వాధీనం చేసుకున్నారు. శాయంపేట పోలీస్ స్టేషన్‌లో ఏసీపీ వివరాలు వెల్లడించారు. శాయంపేట మండలం వసంతపూర్ గ్రామానికి చెందిన ముక్కెర సాయిచరణ్ కొంతకాలం నుంచి హైదరాబాద్ బోడుప్పల్‌లో